# Words to live by.

## పాటల్లోని మాటలు

VEERA BABU MANYAM




### Uppena

Courage. Resolve. A new beginning.




### Manase Chaalu

Compassion. Connection. Inner calm.

Two albums. Twenty lyric texts.
A collection of courage, compassion and reflection.

# Find your song.

Click a title to turn to its lyrics. Click the album artwork on the cover to listen.

## UPPENA


01 Urakara Uppenai Egarara 3

02 Dhanka Mogindi Vinara Lanka Dahanam Kanara 4

03 Ningini Thaake Nee Sankalpam Samudramantha Nee Dhairyam 5

04 Nee Balam Ento Nuvve Telusukora 6

05 Lopanni Gelichi Lokaanni Eluko 7

06 Aasha Chasthe Bathikunna Shavamera 8

07 Kotlunna Lekunna I Don't Care 9

08 Kaalachakrame Kaalagnanam 10

09 Nee Sattaanu Choopinchara Nee Jenda Eguraveyara 11

10 Antha Adbhutham Antha Amrutham 12


## MANASE CHAALU


01 Prematho Prapanchanni Maarcheddam 13

02 Kulam Koodu Pettadura 14

03 Aakalanna Vadikintha Annam Petti Choodu 15

04 Santhosham Untene Swargam Needira Bidda 16

05 Parugu Paruguna Ekkadiko 17

06 Janana Maranala Madhyana Saageti Baatasaari 18

07 Meluko Nithyakranthi 19

08 Raathi Gudiki Parugendukayya 20

09 Bhanudu Ennadu Asthaminchadu 21

10 Lokaana Puttina Prathi Praani Oka Baatasaari 22


Reading note: Telugu text follows the supplied lyric manuscripts. Parugu Paruguna Ekkadiko includes a verse attributed in the source to Vemana. First edition, September 2026.

# ఉరకరా ఉప్పెనై ఎగరరా

Urakara Uppenai Egarara

నలుగురు నిన్ను వెక్కిరించినా అడుగు వెనక్కి వేయకురా
నిప్పుల వాన కురుస్తున్నా నీ గుండె నిబ్బరం వదలకురా
కష్టపు కడలిని ఈదితేనే కీర్తి కిరీటం దక్కేనురా
చీకటి తెరలను చీల్చుకుంటేనే వెలుగుల తీరం చేరేవురా

పిడికిలి బిగించి సాగిపో పిడుగుల సవ్వడి నీదేరా
గెలుపును వెతుక్కుంటూ పో చరిత్ర పుటలు నీవేరా
పిడికిలి బిగించి సాగిపో పిడుగుల సవ్వడి నీదేరా
గెలుపును వెతుక్కుంటూ పో చరిత్ర పుటలు నీవేరా

ఓటమి భారాన్ని మోస్తూ కుమిలిపోతే లాభమేమిటిరా
ఆశలు ఆవిరైపోతుంటే చూస్తూ ఉంటే న్యాయమేమిటిరా
విశ్వం నిన్ను గుర్తించేలా సాగాలి నీ పోరాటమురా
కాలం నీకు దాసోహమనేలా గెలవాలి నీ ఆరాటమురా

సృష్టినే శాసించరా, నీ సత్తాను చూపించరా
నింగికి నిచ్చెనలేసి, నీ జెండా ఎగురవేయరా

ఎదురుగ నిలిచిన పర్వతాన్ని ఢీకొట్టే సత్తా చూపించరా
అవమానాల అగ్నిజ్వాలను ఆశయంగా మార్చుకోరా
శిఖరాగ్రాన నిలబడి నీ సత్తా ఏమిటో వినిపించరా
విజయపు బావుటా ఎగురవేసి నీ సంతకమే లిఖించరా

పిడికిలి బిగించి సాగిపో పిడుగుల సవ్వడి నీదేరా
గెలుపును వెతుక్కుంటూ పో చరిత్ర పుటలు నీవేరా
పిడికిలి బిగించి సాగిపో పిడుగుల సవ్వడి నీదేరా
గెలుపును వెతుక్కుంటూ పో చరిత్ర పుటలు నీవేరా

సృష్టినే శాసించరా, నీ సత్తాను చూపించరా
నింగికి నిచ్చెనలేసి, నీ జెండా ఎగురవేయరా

ఉరకరా ఉప్పెనై ఎగరరా
ఉరుమరా పిడుగునై కదలిరా
గెలవరా చరిత్రనే మలచరా
నిలవరా శిఖరమై వెలగరా

OPEN ALBUM / LISTEN

# ఢంకా మోగింది వినరా లంకా దహనం కనరా

Dhanka Mogindi Vinara Lanka Dahanam Kanara

ఢంకా మోగింది వినరా
లంకా దహనం కనరా

ఢంకా మోగింది వినరా
లంకా దహనం కనరా
జంకాలింక నీ శత్రువురా
పిడికిలి బిగించి - పిడుగై పడరా
కడలిని మించి - ఉప్పొంగాలిరా
అడ్డుకునే గోడల్ని - బద్దలు కొట్టరా

దడ దడ దడ గుండె దరువెయ్యాలిరా
భగ భగ భగ భోగి మంటలా మండాలిరా
కడదాకా పోరులో నువ్వు గెలవాలిరా
అడవిని ఏలేటి సింగం కావాలిరా

ఒంటరివైనా - సైన్యం నువ్వేరా
చీకటి ముసిరినా - సూర్యుడివి నీవెరా
ఉరుముల్లే నువ్వింక ఉరకాలిరా
పరుగెత్తి బండల్ని పగలగొట్టరా
గాయాలెన్నైనా - గమ్యం వీడకురా
మృత్యువునైనా - ఎదిరించి నిలవరా
ఉక్కు సంకల్పంతో - అడుగులు వెయ్యరా
విజయం నీదే - విరుచుకుపడరా

దడ దడ దడ గుండె దరువెయ్యాలిరా
భగ భగ భగ భోగి మంటలా మండాలిరా
కడదాకా పోరులో నువ్వు గెలవాలిరా
అడవిని ఏలేటి సింగం కావాలిరా

తరుముతూ చీకటిని తరిమెయ్యరా
దురుసుగా దెబ్బలకు నిలబడాలిరా

సత్తా చూపి చరిత్ర రాయరా
సుత్తె దెబ్బతో శిలను చెక్కరా
నెత్తురు చిందించి నిప్పు రవ్వవ్వరా
బిత్తరపోవాలి లోకమంతరా
లోకమంతరా

దడ దడ దడ గుండె దరువెయ్యాలిరా
భగ భగ భగ భోగి మంటలా మండాలిరా
కడదాకా పోరులో నువ్వు గెలవాలిరా
అడవిని ఏలేటి సింగం కావాలిరా

అగ్ని పర్వతం - నీలో బద్దలవనీ
ప్రళయ మారుతం - నిన్నే నడిపించనీ
సమర శంఖమే - గట్టిగా మోగనీ
విజయ గర్వమే - నీకు సొంతమవనీ

దడ దడ దడ గుండె దరువెయ్యాలిరా
భగ భగ భగ భోగి మంటలా మండాలిరా

OPEN ALBUM / LISTEN

# నింగిని తాకే నీ సంకల్పం సముద్రమంత నీ ధైర్యం

Ningini Thaake Nee Sankalpam Samudramantha Nee Dhairyam

---

రంగా రంగ
హరిలో రంగా రంగ

నిప్పులు చిమ్మే వీరంగం
నరనరమంతా ఉత్సాహం
ఎదురే లేని అగ్ని తరంగం
సాధించడమే నీ లక్ష్యం

నీ అడుగే పిడుగై దద్దరిల్లాలి
నిన్ను చూసి భయమే పారిపోవాలి
ఆశయ సాధనకై నువ్వు సాగాలి
అవరోధాలన్ని దాటేయాలి

నింగిని తాకే నీ సంకల్పం
సముద్రమంత నీ ధైర్యం
సాహసమే నీ ఆయుధం
సమరంలో నీదే విజయం

రంగా రంగ హరిలో రంగా రంగ
రంగా రంగ హరిలో రంగా రంగ

నిప్పులు చిమ్మే వీరంగం
నరనరమంతా ఉత్సాహం
ఎదురే లేని అగ్ని తరంగం
సాధించడమే నీ లక్ష్యం

కలలు కన్నీటిని జయించాలి
నీ స్వేదమే నవ చరిత్ర రాయాలి
ఓటమే నీ ముందు తల వంచాలి
లోకమే నీ పేరు కీర్తించాలి

నిప్పులు చిమ్మే వీరంగం
నరనరమంతా ఉత్సాహం
ఎదురే లేని అగ్ని తరంగం
సాధించడమే నీ లక్ష్యం

రంగా రంగ హరిలో రంగా రంగ
రంగా రంగ హరిలో రంగా రంగ

సమరంలో నీదే విజయం
నిప్పులు చిమ్మే వీరంగం
రంగా రంగ హరిలో రంగా రంగ
రంగా రంగ హరిలో రంగా రంగ

OPEN ALBUM / LISTEN

# నీ బలం ఏంటో నువ్వే తెలుసుకోరా

Nee Balam Ento Nuvve Telusukora

ఆ ఆ

లోకం తీరు చూడరా
ఇది మాయల మబ్బుల వాడరా

మంచిని పంచితే నవ్వుతారురా
ముంచే వాడినే నమ్ముతారురా
నమ్ముకున్న వాళ్ళే నట్టేట ముంచుతారురా
కాలం మారితే రంగులు మార్చుతారురా

పూల దారిలో అందరూ తోడై వస్తారురా
రాళ్ల దారిలో తిరిగి చూడక వెళతారురా
కలిసున్నంత వరకే బంధాలు అంటారురా
కష్టం వస్తే గాలికి ఎగిరిపోతారురా

నీ బలం ఏంటో నువ్వే తెలుసుకోరా
నీ కథను నువ్వే రాసుకోరా
ఎవరి కోసం నువ్వు ఆగిపోకురా
కష్టాలను ఎదిరించి నిలబడరా

చేతిలో కాసుంటే చుట్టాలు అవుతారురా
జేబులు ఖాళీ అయితే ముఖం చాటేస్తారురా
చీకటి ముసిరితే నీడ కూడా దరి చేరదురా
నిన్ను నువ్వు నమ్మితే ఓటమన్నది ఉండదురా

నిన్ను నువ్వు గెలిచి నిలబడరా
ఈ లోకం నీకే దాసోహంరా
నీ ఆత్మవిశ్వాసమే నీ ఖడ్గంరా
ఎదురేలేని ఏకైక మార్గంరా

నీ బలం ఏంటో నువ్వే తెలుసుకోరా
నీ కథను నువ్వే రాసుకోరా
ఎవరి కోసం నువ్వు ఆగిపోకురా
కష్టాలను ఎదిరించి నిలబడరా

ఒంటరి పయనమే నీ బలంరా
నీ ఓటమే నీకు గుణపాఠంరా
కన్నీళ్లతో కాలాన్ని గడపకురా
నీ కష్టమే రేపటి కిరీటంరా
ఆ ఆ

OPEN ALBUM / LISTEN

# లోపాన్ని గెలిచి లోకాన్ని ఏలుకో

Lopanni Gelichi Lokaanni Eluko

Hooo ఓ ఓ ఆ ఆ ఆ
ఓడిపోవడం అంటే ఆగిపోవడం కాదు ఆగిపోతే గెలుపే
రాదూ నేస్తమా

మట్టి బొమ్మలో మచ్చలు వెతికే మాటలు
పట్టించుకోకుమా
లోపాలు ఉన్న వాళ్లే, నీలోన లోపాలు ఎంచుతారు
సుమా
అద్దంలో నిన్నే చూసుకో మిత్రమా
నిన్ను నువ్వే ప్రేమించుకో నేస్తమా
గెలవాల్సింది ఈ లోకాన్ని కాదు, నీలోని నిన్నే సుమా

నీ లోపమే నీ సాయుధం నీ ధైర్యమే నీ ఆయుధం
నీ లక్ష్యమే నీ యుద్ధం నీ గెలుపే నీ గమ్యం

Hmmm hmmm ఆ ఆ

చెవుడుతో థామస్ ఎడిసన్ ప్రపంచానికి
వెలుగునివ్వలేదా
కదలలేని స్టీఫెన్ హాకింగ్ విశ్వపు గుట్టు విప్పలేదా
వినికిడి లేకున్నా బీథోవెన్ సంగీతం సమకూర్చలేదా
ఒంటికాలుతో సుధా చంద్రన్ నాట్యంలో అద్భుతాలు
చేయలేదా

నిన్ను నువ్వు వెతుకుకో, నిన్ను నువ్వు తెలుసుకో
నిన్ను నువ్వు చూసుకో, నీలో నిన్ను కలుసుకో
నిన్ను నువ్వే గెలుచుకో, నీకు నువ్వే సాకారం చేసుకో
నిన్ను నువ్వే నమ్ముకో, ని గమ్యం నువ్వు చేరుకో

ఎదుగుతుంటే లాగే వాళ్ళు ఎప్పుడూ ఉంటారు
పడిపోతే నవ్వే వాళ్ళు చుట్టూ ఉంటారు
వాళ్ళ కోసం బ్రతకొద్దు నీ కోసం నువ్వు బ్రతికేయ్
నీ చరిత్రను నువ్వే రాసి కొత్త మలుపుని తిరిగేయ్

నీ లోపమే నీ సాయుధం నీ ధైర్యమే నీ ఆయుధం
నీ లక్ష్యమే నీ యుద్ధం నీ గెలుపే నీ గమ్యం

Hmmm hmmm ఆ ఆ

నడవక ఆగిన పాదాలు ఉన్నా, శిఖరాలు దాటే
ధీరుడివి నువ్వు
వెలుగును చూడని కన్నులు ఉన్నా, చీకటిని చీల్చే
సూర్యుడివి నువ్వు
నీ విజయపు సవ్వడి వినగలగాలి
నీ ఆత్మవిశ్వాసమే కవచం కావాలి

నిన్ను నువ్వు వెతుకుకో, నిన్ను నువ్వు తెలుసుకో
నిన్ను నువ్వు చూసుకో, నీలో నిన్ను కలుసుకో
నిన్ను నువ్వే గెలుచుకో, నీకు నువ్వే సాకారం చేసుకో
నిన్ను నువ్వే నమ్ముకో, ని గమ్యం నువ్వు చేరుకో

ప్రేమించుకో నిన్ను నువ్వే ప్రేమించుకో
గెలుచుకో నీలోని నిన్నే గెలుచుకో
లోపాన్ని గెలిచి, లోకాన్ని ఏలుకో
Hmmm hmmm ఆ ఆ

OPEN ALBUM / LISTEN

# ఆశ చస్తే బతికున్నా శవమేరా

Aasha Chasthe Bathikunna Shavamera

పొద్దున లేచి పడుకునే దాకా రోజూ ఒకటే బతుకైతే
నీకంటూ ఓ కసి లేకుంటే బతికున్నా చచ్చినట్టే
రేపటి మీద ఆశే చస్తే ఊపిరి ఉన్నా లేనట్టే
కలలు కనడం మానేస్తే ప్రాణం లేని బొమ్మన్నట్టే

ఆశే లేని రేపటి వైపు అడుగులు వేయకు
శ్వాసే ఉన్నా శవమై శిలలా నువ్వు మిగిలిపోకు

నచ్చకపోయినా భరిస్తూ రాజీ పడిపోతున్నావా
అన్యాయం జరిగినా ఆవేశం రాక సర్దుకుపోతున్నావా
లక్ష్యం లేని ప్రయాణంలో ఆగిపోయావా
రాతను మార్చే కోరిక చంపుకుని నువ్వు
మిగిలిపోయావా

రేపటిపై ఆశ చస్తే బతికున్నా శవమేరా
పాపపు ఈ లోకంలో మనసు ఆగిపోయినట్టేరా
ఆశ లేని మనిషంటే ప్రాణం లేని బొమ్మేరా
శ్వాస ఆడుతున్నా సరే శవం లాంటి బతుకేరా

కలలే కనుమరుగైపోతుంటే కసి కూడా చస్తుంది
వలలో చిక్కిన పక్షిలా ఆవేశం ఆరిపోతుంది
తీరని ఈ బతుకంతా భారమైపోతుంది
మారని తపనంతా చీకటై మట్టిలోన కలిసిపోతుంది

కత్తులకైనా కష్టాలకైనా ఎదురెళ్ళడం సులువేలే
మత్తులో ఉన్న ఈ బ్రతుకు పోరు కత్తి గాయం కన్నా
ఘోరమేలే

బాధలన్నీ దిగమింగుతూ బతుకంతా భరించాలా
గాధలన్నీ వింటూనే గడియారం చూడాలా
కసి ఉండాలి తపన ఉండాలి
నీకంటూ ఓ కల ఉండాలి ఆ కలలో నువ్వు గెలవాలి

ఆశే లేని రేపటి వైపు అడుగులు వేయకు
శ్వాసే ఉన్నా శవమై శిలలా నువ్వు మిగిలిపోకు

రేపటిపై ఆశ చస్తే బతికున్నా శవమేరా
పాపపు ఈ లోకంలో మనసు ఆగిపోయినట్టేరా
ఆశ లేని మనిషంటే ప్రాణం లేని బొమ్మేరా
శ్వాస ఆడుతున్నా సరే శవం లాంటి బతుకేరా

ఆశే ప్రాణం ఆశే గమ్యం
ఆశే లేని రేపటి వైపు అడుగు వేయకు
శ్వాసే ఉన్నా శవమై మిగిలిపోకు

OPEN ALBUM / LISTEN

# కోట్లున్నా లేకున్నా I don't care

Kotlunna Lekunna I Don't Care

---

I don't care I don't care
హ్మ్మ్ ఆఫ్టో హ్మ్మ్

కారున్నా లేకున్నా I don't care
కోట్లున్నా లేకున్నా I don't care
ఇల్లున్నా లేకున్నా I don't care
ఉద్యోగం వున్నా లేకున్నా I don't care

నా దారి నాదే , నా గోల నాదే
నా ధ్యాస నాదే , నా శ్వాస నాదే
I don't care , I don't care
ఎవరేమనుకున్నా , I don't care
ఓహో ఓహో

ఐఫోన్ వున్నా లేకున్నా I don't care
వైఫై సిగ్నల్ వున్నా లేకున్నా I don't care
బ్యాంక్ బ్యాలెన్స్ వున్నా లేకున్నా I don't care
బ్రాండెడ్ బట్టలున్నా లేకున్నా I don't care

నా దారి నాదే , నా గోల నాదే
నా ధ్యాస నాదే , నా శ్వాస నాదే
I don't care , I don't care
ఎవరేమనుకున్నా , I don't care
ఓహో ఓహో

ఇన్‌స్టాలో క్రేజున్నా లేకున్నా I don't care
ఫాలోవర్సున్నా లేకున్నా I don't care
లైకులున్నా లేకున్నా I don't care
ట్రోలర్స్ ఏమనుకున్నా I don't care

హ్మ్మ్ ఆఫ్టో హ్మ్మ్

గర్ల్ ఫ్రెండ్ వున్నా లేకున్నా I don't care
పెళ్లయినా లేకున్నా I don't care
వీకెండ్ పార్టీలున్నా లేకున్నా I don't care
స్టార్టప్ ఐడియాలున్నా లేకున్నా I don't care

నా దారి నాదే , నా గోల నాదే
నా ధ్యాస నాదే , నా శ్వాస నాదే
I don't care , I don't care
ఎవరేమనుకున్నా , I don't care
ఓహో ఓహో

హ్మ్మ్ ఆఫ్టో హ్మ్మ్
కార్లున్నా లేకున్నా I don't care
కోట్లున్నా లేకున్నా I don't care
ఇల్లున్నా లేకున్నా I don't care
సొసైటీ ఏమనుకున్నా I don't care
I don't care I don't care

OPEN ALBUM / LISTEN

# కాలచక్రమే కాలజ్ఞానం

Kaalachakrame Kaalagnanam

లోకమనేది ఒక పెద్ద నాటక రంగం
మనం కేవలం పాత్రధారులం
ఆ పాత్రలో పరమార్థం వెతకడమే అసలైన విజయం

బలే బలే

చలనమే లేని శిలవు కావు నువ్వు
బలమును చూపే పులివి కావాలి నువ్వు
కలతను వీడి కదనాన దూకు
గెలుపును వెతికే వేటగాడివై సాగు
అంతమేలేని ఈ సృష్టిలో నీవు
విలువైన సంతకం కావాలి నువ్వు

జీవనయానమే ఒక వింతైన మాయాజాలం
కాలచక్రమే పరమ కాలజ్ఞానం
పడి లేవడమే కదా మనిషికి అసలైన గమనం

సమరము అంటే నిన్ను నువ్వు గెలవడమే
చీకటిని చీల్చి వెలుగును చూడడమే
అమరత్వం అంటే ఆశయం కోసం బతకడమే
నమ్మకంతో నీ అడుగులు వేయడమే
క్రమము తప్పని సూర్యుడిలా నువ్వు
శ్రమను నమ్మి శిఖరాన్ని చేరాలి నువ్వు

జీవనయానమే ఒక వింతైన మాయాజాలం
కాలచక్రమే పరమ కాలజ్ఞానం
పడి లేవడమే కదా మనిషికి అసలైన గమనం

గాలిలో ఆరిపోయే దీపం కాదురా నువ్వు
నిప్పులో పుట్టిన వజ్రం రా నువ్వు
ఓటమిని చూసి నవ్వు అప్పుడే బానిసవుతుంది
గెలుపు

హే
బలే బలే బలే
జీవనయానమే ఒక వింతైన మాయాజాలం
కాలచక్రమే పరమ కాలజ్ఞానం

భలే భలే భలే

OPEN ALBUM / LISTEN

# నీ సత్తాను చూపించరా నీ జెండా ఎగురవేయరా

Nee Sattaanu Choopinchara Nee Jenda Eguraveyara

నలుగురు నిన్ను వెక్కిరించినా అడుగు వెనక్కి వేయకురా
నిప్పుల వాన కురుస్తున్నా నీ గుండె నిబ్బరం వదలకురా

కష్టపు కడలిని ఈదితేనే కీర్తి కిరీటం దక్కేనురా
చీకటి తెరలను చీల్చుకుంటేనే వెలుగుల తీరం చేరేవురా

పిడికిలి బిగించి సాగిపోరా పిడుగుల సవ్వడి నీదేరా
గెలుపును వెతుక్కుంటూ పోరా చరిత్ర పుటలు నీవేరా

శిఖరాగ్రాన నిలబడి నీ సత్తా ఏమిటో వినిపించరా
విజయపు బావుటా ఎగురవేసి నీ సంతకమే లిఖించరా

సృష్టినే శాసించరా, నీ సత్తాను చూపించరా
నింగికి నిచ్చెనలేసి, నీ జెండా ఎగురవేయరా

ఉరకరా ఉప్పెనై ఎగరరా
ఉరుమరా పిడుగునై కదలిరా
గెలవరా చరిత్రనే మలచరా
నిలవరా శిఖరమై వెలగరా

OPEN ALBUM / LISTEN

# అంతా అద్భుతం అంతా అమృతం

Antha Adbhutham Antha Amrutham

ఆహా ఆఆఆ ఆఆఆ
తానన నానా తానన నానా
ఓ ఓ ఓ ఓ ఓ ఓ
అంతా అద్భుతం అంతా అమృతం

కలలన్నీ పండే వేళ అద్భుతం
ఇలలో సాగే పయనం అమృతం
బలమైన ఆశే నాకు సమ్మతం
గెలవాలి నేనే నిత్యం ఆనందం
హేయ్ హేయ్ ఏ హేయ్

తానన తానన తానన నా తానన తానన తానన నా

ఆశలేమో మిన్నంటే రెక్కలు
శ్వాసలోన వికసించే మొక్కలు
దిశలన్నీ మార్చే నా అడుగులు
భాషలన్నీ పాడే విజయపు గాథలు
విజయపు గాథలు ఓహో హో

కలలన్నీ పండే వేళ అద్భుతం
ఇలలో సాగే పయనం అమృతం

ఆఆఆ ఆహా హా ఓహో హో

ఆశే నడిపేటి నావను
శ్వాసే రగిలేటి జ్వాలను
నవ్వుల తోటలో విరిసిన పువ్వును
నింగినే తాకేటి వేకువ వెలుగును
రగిలేటి జ్వాలను ఏ హేయ్

శిఖరాన్నే ముద్దాడే వేళ
ఆనందమే నా ఆయుధమయే వేళ
ఎవరు నన్ను ఆపలేరు ఆపలేరు
ఏదీ నన్ను వంచలేదు వంచలేదు
ఆఆఆఆఆ

కలలన్నీ పండే వేళ అద్భుతం
ఇలలో సాగే పయనం అమృతం
బలమైన ఆశే నాకు సమ్మతం
గెలవాలి నేనే నిత్యం ఆనందం
హేయ్ హేయ్ ఏ హేయ్

ఓ ఓ ఓ నేనే విజేతను
అంతా అద్భుతం తానన తానన
అంతా అమృతం ఆఆఆ ఆఆఆ

OPEN ALBUM / LISTEN

# ప్రేమతో ప్రపంచాన్ని మార్చేద్దాం

Prematho Prapanchanni Maarcheddam

---

హ్మ్ ఓ ఆ

పక్కన ఉన్నవారిని చూసేద్దాం
పాడైయిన మనసును మార్చేద్దాం

చిన్న మాటతో ఆశను నింపేద్దాం
సహాయంతో వెలుగు పంచేద్దాం

చేతులు కలిపేద్దాం మనసులో దూరం చెరిపేద్దాం
మనతోనే ఈ మార్గం మొదలు పెట్టేద్దాం
చిన్న సహాయంతో పెద్ద మార్పు తెచ్చేద్దాం
ప్రేమతో ప్రపంచాన్ని మార్చేద్దాం

హ్మ్ హా ఆ

చేతులు కలిపేద్దాం మనసులో దూరం చెరిపేద్దాం
ప్రేమతో ప్రపంచాన్ని మార్చేద్దాం

తానానా నా నా నా
తరా రా రా రా రా

బలహీనులకి బలమవుదాం
బాధలో ఉన్నవారికి తోడుగా నిలుద్దాం
చిన్న ప్రయత్నం చిన్న ప్రయత్నం చేసేద్దాం
వారి జీవితంలో వెలుగయి నిలుద్దాం
వెలుగయి నిలుద్దాం

ఓ ఓ ఓ
ఆహా హా హా హా

మనసుంటే మార్గం ఉంటుంది
మనసైతే ప్రపంచం మారుతుంది
మన చేతుల్లోనే భవిష్యత్తు ఉంటుంది
మన ప్రయత్నమే శ్రీకారం చుడుతోంది
ప్రయత్నమే శ్రీకారం చుడుతోంది

చేతులు కలిపేద్దాం మనసులో దూరం చెరిపేద్దాం
ప్రేమతో ప్రపంచాన్ని మార్చేద్దాం

చేతులు కలిపేద్దాం కలిసే సాగుద్దాం
సేవతో సంతోషాన్ని పనిచేద్దాం
ప్రేమే మార్గం సేవే ధర్మం అని చాటేద్దాం
అందరం కలిసి అందమైన లోకం చేసేద్దాం

ఓ ఓ ఓ ఓ
చేతులు కలిపేద్దాం మనసులో దూరం చెరిపేద్దాం
ప్రేమతో ప్రపంచాన్ని మార్చేద్దాం
ప్రేమతో ప్రపంచాన్ని మార్చేద్దాం
హ్మ్ హ్మ్ హ్మ్

OPEN ALBUM / LISTEN

# కులం కూడు పెట్టదురా

Kulam Koodu Pettadura

మట్టిలో పుట్టామురా
మట్టిలోనే కలిసి పోతామురా
మధ్యలో ఈ మాయ ఎందుకురా

కల్మషం వదిలీ ప్రేమను పంచరా
ద్వేషం వదిలీ దయను చూపరా
కులం కూడు పెట్టదురా
మతం మనశాంతిని ఇవ్వదురా
మనిషిగా బతకడమే అసలైన గెలుపురా

ఒకే రక్తం పారుతోంది అందరి దేహానరా
ఒకే గాలి పీలుస్తాము మనమందరమురా
ఎందుకు ఈ పగలు, రగిలేటి మంటలురా
తోటివారి కన్నీరు తుడవాలి నీ చేతులురా

కులం కూడు పెట్టదురా
మతం మనశాంతిని ఇవ్వదురా

కులం కులం అంటూ నువ్వు కొట్టుకు ఛావకురా
ఆకలేస్తే ఆ కులం అన్నం పెట్టదురా
చెమట చుక్క చిందిస్తేనే బతుకు దారిరా
శ్రమను మించిన దైవం లేదు తెలుసుకోరా

కల్మషం వదిలీ ప్రేమను పంచరా
ద్వేషం వదిలీ దయను చూపరా
కులం కూడు పెట్టదురా
మతం మనశాంతిని ఇవ్వదురా
మనిషిగా బతకడమే అసలైన గెలుపురా

మతం మత్తులో పడితే మనిషివి కావురా
గుడులు గోపురాలకన్నా గుణమే మిన్నరా
సాటి మనిషి సాయం చేస్తే అదే పుణ్యమురా
మానవత్వమే మనకు అసలైన ధర్మమురా

కులం కూడు పెట్టదురా
మతం మనశాంతిని ఇవ్వదురా

హద్దులన్నీ చెరిపేసి, హృదయాలను కలపాలిరా
చీకట్లను తరిమేసి, వెలుగులకై నడవాలిరా
లోకమంతా ఒకటే ఇల్లని, గొంతెత్తి చాటాలిరా

కల్మషం వదిలీ ప్రేమను పంచరా
ద్వేషం వదిలీ దయను చూపరా
కులం కూడు పెట్టదురా
మతం మనశాంతిని ఇవ్వదురా

ప్రేమను పంచరా దయను చూపరా
కులం వద్దురా మతం వద్దురా
మానవత్వమే ముద్దురా
మానవత్వమే ముద్దురా

OPEN ALBUM / LISTEN

# ఆకలన్న వాడికింత అన్నం పెట్టి చూడు

Aakalanna Vadikintha Annam Petti Choodu

రాతి గుడికి పరుగెందుకయ్యా
నీ గుండె తలుపు కాస్త తీయవయ్యా

రాతి గుడిలో దేవుణ్ణి వెతుకుతావు
మట్టి బొమ్మల్లో ముక్తిని అడుగుతావు
కల్మషం నిండిన మనసునే దాస్తావు
కనిపించని దేవుడికై పరుగులు తీస్తావు

ఉలిదెబ్బ తిన్న రాయికి పూజలు చేశావు
నిప్పుల్లో కాలిన లోహాన్ని దేవుడిగా మలిచావు
అసలైన ఆలయం హృదయమేనని మరిచావు
కనులు మూసుకుని గుడిబాట పట్టావు

కోపాలు తాపాలు గుండెల్లో దాచుకున్నావు
ఈర్ష్యలు ద్వేషాలు నరనరాన నింపుకున్నావు
విశ్వమంతా ఉన్నవాణ్ణి గుడిలోన బంధించావు
కళ్లముందు మనుషుల్ని కాదనుకుని పోయావు

రాతి గుడిలో దేవుణ్ణి వెతుకుతావు
మట్టి బొమ్మల్లో ముక్తిని అడుగుతావు
కల్మషం నిండిన మనసునే దాస్తావు
కనిపించని దేవుడికై పరుగులు తీస్తావు

మట్టి బొమ్మకు దణ్ణాలు పెట్టావు
నీలోని దేవుణ్ణి మర్చిపోయావు

ఆకలన్న వాడికింత అన్నం పెట్టి చూడు
కన్నీరు తుడిచే చేతిలో ఆ దేవుడుంటాడు చూడు
నిన్ను నువ్వు తెలుసుకునే జ్యోతిని వెలిగించి చూడు
మనసునే గుడిగా మలిస్తే పలికేను దైవం చూడు

రాతి గుడిలో దేవుణ్ణి వెతుకుతావు
మట్టి బొమ్మల్లో ముక్తిని అడుగుతావు
కల్మషం నిండిన మనసునే దాస్తావు
కనిపించని దేవుడికై పరుగులు తీస్తావు

నీలోనే ఉన్నాడు చూడు
నీతోనే ఉన్నాడు చూడు

OPEN ALBUM / LISTEN

# సంతోషం ఉంటేనే స్వర్గం నీదిరా బిడ్డా

Santhosham Untene Swargam Needira Bidda

---

ఓఓఓ ఓరన్నా ఓఓఓ
సంతోషం ఉంటేనే స్వర్గం నీదిరా బిడ్డా
మంచితనం ఉంటేనే లోకం నీదిరా బిడ్డా
కంచె ఏసి ఆశల్ని ఆపలేవురా బిడ్డా
నేలతల్లి సాక్షిగా బతుకు నేర్చుకో బిడ్డా

కోపమనేది నిప్పురా నీ ఇల్లునే కాల్చుద్దిరా
దీపమల్లే వెలగరా నీ దారిని దిద్దుకోరా
పాపమనేది ముప్పురా నీ బతుకును ముంచుద్దిరా
రూపమనేది మాయరా నీ గుణమే నిలుచుద్దిరా

కోపం వస్తే నీ బుద్ధి గడ్డి తింటాదిరా
పాపం అంటే నీ మనసు కుళ్ళిపోతాదిరా
రూపం కన్నా నీ గుణం గొప్పది కావాలిరా
శాపం లాంటి ఆవేశం నిన్ను ముంచేస్తాదిరా

అరెరెరెరె హొయ్
హొయ్
హొయ్

సంతోషం ఉంటేనే స్వర్గం నీదిరా బిడ్డా
మంచితనం ఉంటేనే లోకం నీదిరా బిడ్డా
కంచె ఏసి ఆశల్ని ఆపలేవురా బిడ్డా
నేలతల్లి సాక్షిగా బతుకు నేర్చుకో బిడ్డా

కమ్మని మాట ఉంటే కరువు రాదురా ఎప్పుడూ
మంచి బాటలో నడిస్తే ముల్లు గుచ్చదు ఎన్నడూ
నమ్మిన వాళ్లకి సాయం జేస్తే తోడుంటారు ఎప్పుడూ
అమ్మలాంటి జాలి ఉంటే అండ దొరుకుతాది ఎల్లప్పుడూ

లోపల శాంతి ఉంటే లోకమంతా పచ్చగ ఉంటాది
లోపల కుళ్ళు ఉంటే గాలి కూడా విషమైపోతాది
రూపము నీకు అద్దం నీ మనసే నీకు యుద్ధం చూపిస్తాది
దీపము నీకు మార్గం నీ శాంతమే నీకు స్వర్గం ఇస్తాది

ఆఆఆ ఏరీ ఏరీ ఏరీ అంతా మాయేరా

సంతోషం ఉంటేనే స్వర్గం నీదిరా బిడ్డా
మంచితనం ఉంటేనే లోకం నీదిరా బిడ్డా
కంచె ఏసి ఆశల్ని ఆపలేవురా బిడ్డా
నేలతల్లి సాక్షిగా బతుకు నేర్చుకో బిడ్డా

మట్టిలోన గలిసే దేహం ఎందుకు అహంకారం
గాలిలోన గలిసే ప్రాణం ఎవరిక్కడ శాశ్వతం
కాలం ఏసే లెక్కల కర్మ నిన్ను వదలదురా
సుడిగుండంలో సిక్కుకుంటే బతుకు నావ మునుగుద్దిరా

ఆఆఆ ఏరీ ఏరీ ఏరీ అంతా మాయేరా

కోపమనేది నిప్పురా నీ ఇల్లునే కాల్చుద్దిరా
దీపమల్లే వెలగరా నీ దారిని దిద్దుకోరా
పాపమనేది ముప్పురా నీ బతుకును ముంచుద్దిరా
రూపమనేది మాయరా నీ గుణమే నిలుచుద్దిరా

శాంతంగా ఉండు సక్కంగా బతుకు

సక్కంగా బతుకు
ఒరేయ్ సక్కంగా బతుకు నాయనా

OPEN ALBUM / LISTEN

---

# పరుగు పరుగున ఎక్కడికో

Parugu Paruguna Ekkadiko

Oho oho
ఆహా ఆ

పరుగు పరుగున ఎక్కడికో ఈ పయనం
తిరుగు లేని కాలంలో ఎటూ నీ గమనం
సిరి సంపదల వేటలో నీ శాంతి ఏ తీరం
నిను నువ్వే వెతుక్కునే విచిత్ర సమరం

రంగుల లోకం మెరుగులలో నిను నువ్వే మరిచావా
బంగారు పంజరం ఇష్టపడి ఆకాశం విడిచావా
అంతస్తులు పెరిగే కొద్దీ ఆనందం తరిగిందా
చింతల బరువును మోస్తూనే నీ గుండె అలిసిందా

ఆ ఆ ఆ

అంతస్తులు పెరిగే కొద్దీ వింతగా మనసు మారుతోం దా
చింతలు పెరిగే కొద్దీ వింతగా గుండె భారం
పెరుగుతోం దా
మెత్తని పరుపును కొన్నావు నిదురను ఎందుకు
విడిచావు
ఖరీదైన గడియారం చూస్తూ కాలాన్నే ఎందుకు
మరిచావు

పరుగు పరుగున ఎక్కడికో ఈ పయనం
తిరుగు లేని కాలంలో ఎటూ నీ గమనం
సిరి సంపదల వేటలో నీ శాంతి ఏ తీరం
నిను నువ్వే వెతుక్కునే విచిత్ర సమరం

నిదురలో కమ్మని కలలు కనలేకున్నావు
జోరు వానలో కేరింతలు వినలేకున్నావు
నిదురలో కమ్మని కలలు కనలేకున్నావు
జోరు వానలో కేరింతలు వినలేకున్నావు

Mmm mmm
తాన నాన నాన నా

తేనెటీగవై సంపదల వేటలో తిరిగావు , తేనెను రేపటి
ఆశలో దాచావు
పంజరమే స్వర్గమని భ్రమలో ఉన్నావు , ఆనందం
లేని బ్రతుకును మోస్తున్నావు
సిరి సంపదలున్నా శాంతిని కోల్పోయావు , చుట్టూ
జనులున్నా ఒంటరివై మిగిలావు
కాలాన్ని నువ్వు వెలకట్టలేవు , తాళం వేసి కాలాన్ని
బంధించలేవు

పరుగు పరుగున ఎక్కడికో ఈ పయనం
తిరుగు లేని కాలంలో ఎటూ నీ గమనం
సిరి సంపదల వేటలో నీ శాంతి ఏ తీరం
నిను నువ్వే వెతుక్కునే విచిత్ర సమరం

ధనము కూడబెట్టి దానంబు చేయక
తాను తినక లెస్స దాచుకొనగ
తేనెటీగ కూర్చి తెరువరికియ్యదా
విశ్వదాభిరామ వినుర వేమ
విశ్వదాభిరామ వినుర వేమ

OPEN ALBUM / LISTEN

# జనన మరణాల మధ్యన సాగేటి బాటసారి

Janana Maranala Madhyana Saageti Baatasaari

Hey
Ohhh oooo hmmm

జనన మరణాల మధ్యన సాగేటి బాటసారి
అంతుచిక్కని ఈ సృష్టిలో నువ్వొక సంచారి
జగమనే నాటక రంగంలో నువ్వొక పాత్రధారి
శోకాన మునిగినా సాగాలి ఈ జీవన దారి

నిత్యం చలించేటి నీడల్లే ఈ పయనం
గమ్యం చేరే వరకూ ఆపకు ప్రయత్నం
కర్మ నడిపించేటి నాటకమే కాలం
శ్వాస ముగిసేలోపే చేరుకో నీ గమ్యం

Ohhh oooo hmmm

కష్టాల కడలిలో ఈదుతూ సాగాలి
నష్టాల బాటలో పాఠాలు నేర్వాలి
కోటల్లే నిలవాలి నీలోని ధైర్యం
బాటల్లే మారాలి రేపటి లక్ష్యం
మన్నైన దేహాన మిగిలేది మౌనం
కర్మే చూపేను కడతేరు మార్గం

Ohhh oooo hmmm

జనన మరణాల మధ్యన సాగేటి బాటసారి
అంతుచిక్కని ఈ సృష్టిలో నువ్వొక సంచారి

నిత్యం చలించేటి నీడల్లే ఈ పయనం
గమ్యం చేరే వరకూ ఆపకు ప్రయత్నం
కర్మ నడిపించేటి నాటకమే కాలం
శ్వాస ముగిసేలోపే చేరుకో నీ గమ్యం

Ohhh oooo hmmm

మట్టిలో పుట్టి మట్టిలో కలిసే ఈ కాయం
చుట్టినా రాదులే ఏనాడు ఏ సాయం
ఆశల వలలలో చిక్కుకున్న హృదయం
శ్వాసలో వెతకాలి శాశ్వత ఉదయం
మాయా లోకంలో నీవు ఒక బాటసారి
కామ్యాలు వీడితే కనుగొనుము దారి

Ohhh oooo hmmm

గెలుపు నీది కాదు ఓటమి నీది కాదు
సమయం నీది కాదు కాలం నీతో రాదు
అంతా మాయ జగమంతా మాయ
అంతా మాయ జగమంతా మాయ
అంతా మాయ

Ohhh oooo hmmm

జగమనే నాటక రంగంలో నువ్వొక పాత్రధారి
శోకాన మునిగినా సాగాలి ఈ జీవన దారి

నిత్యం చలించేటి నీడల్లే ఈ పయనం
గమ్యం చేరే వరకూ ఆపకు ప్రయత్నం
కర్మ నడిపించేటి నాటకమే కాలం
శ్వాస ముగిసేలోపే చేరుకో నీ గమ్యం

జనన మరణాల మధ్యన సాగేటి బాటసారి
జ్ఞానం శాంతం మౌనం

Ohhh oooo hmmm

OPEN ALBUM / LISTEN

# మేలుకో నిత్యక్రాంతి

Meluko Nithyakranthi

మేలుకో నీ దారి నువ్వు చూసుకో
మేలుకో ఈ మాయ లోకం వీడుకో
మేలుకో నీ గమ్యం ఎటో తెలుసుకో
మేలుకో ఇకనైనా మేలుకో

కాలం ఒక ప్రవాహములా సాగిపోద్ది
గాలం వేసి నిన్ను నువ్వు లాక్కోవద్ది
నీలోన వెలిగే ఆత్మజ్యోతి
నీలోన వెలిగే దివ్యకాంతి
నీలోన దొరికే అసలు శాంతి
నీలోన నిలిచే నిత్య క్రాంతి

మేలుకో నీ గమ్యం ఎటో తెలుసుకో
మేలుకో ఇకనైనా మేలుకో

లోలో ఉన్న వెలుగుని నువ్వు చూడలేవు
నీలో ఉన్న గర్వాన్ని నువ్వు వీడలేవు
రాయిలో ఉన్న శిల్పాన్ని నువ్వు చూడలేవు
తేనెలో ఉన్న విషాన్ని నువ్వు ఆపలేవు
మనసున ఉన్నది మణిదీపమయ్యా
తనవున ఉన్నది తత్వమయ్యా
కనరెవరు చెప్పని సత్యమయ్యా
వినవయ్యా ఇది నీ గమ్యమయ్యా

భానుడు ఎన్నడూ అస్తమించడు
భూమే తనను తాను తిప్పుకుంటూ చీకటిని
వెతుకుతాడు
గర్వంతో నింగిని చూస్తూ నడిచేవాడు
నేలను మరచినా ఏదో ఒకనాడు తూలి పడతాడు
మేలుకో ఇకనైనా మేలుకో
మేలుకో నీ దారి నువ్వు చూసుకో
మేలుకో ఈ మాయ లోకం వీడుకో
మేలుకో నీ గమ్యం ఎటో తెలుసుకో

ఎందరో వచ్చారు కాలగర్భంలో కలిసిపోయారు
కొందరు నిట్టూర్పులతో మిగిలారు మరికొందరు
పాటలై నిలిచిపోయారు
వారంతా ఒక క్షణపు కథలే కదా
నీవు కూడా ఆ కథలో చిన్న భాగమే కదా
నేడు నీతో ఉన్నావారు రేపు విడిపోవచ్చు
చూస్తుండగానే మాయమై పోవచ్చు

మేలుకో ఇకనైనా మేలుకో
మేలుకో నీ దారి నువ్వు చూసుకో
మేలుకో ఈ మాయ లోకం వీడుకో
మేలుకో నీ గమ్యం ఎటో తెలుసుకో
వెతుక్కో వెతుక్కో నీలో నువ్వు వెతుక్కో
అసలైన జ్ఞానపు వెలుగు నీలోనే ఉంది గ్రహించుకో
కళ్ళు తెరిచి చూడు ఇకనైనా మేలుకో
కళ్ళు తెరిచి చూడు ఇకనైనా మేలుకో

OPEN ALBUM / LISTEN

# రాతి గుడికి పరుగెందుకయ్యా

Raathi Gudiki Parugendukayya

రాతి గుడికి పరుగెందుకయ్యా
నీ గుండె తలుపు కాస్త తీయవయ్యా

రాతి గుడిలో దేవుణ్ణి వెతుకుతావు
మట్టి బొమ్మల్లో ముక్తిని అడుగుతావు
కల్మషం నిండిన మనసునే దాస్తావు
కనిపించని దేవుడికై పరుగులు తీస్తావు

ఉలిదెబ్బ తిన్న రాయికి పూజలు చేశావు
నిప్పుల్లో కాలిన లోహాన్ని దేవుడిగా మలిచావు
అసలైన ఆలయం హృదయమేనని మరిచావు
కనులు మూసుకుని గుడిబాట పట్టావు

కోపాలు తాపాలు గుండెల్లో దాచుకున్నావు
ఈర్ష్యలు ద్వేషాలు నరనరాన నింపుకున్నావు
విశ్వమంతా ఉన్నవాణ్ణి గుడిలోన బంధించావు
కళ్లముందు మనుషుల్ని కాదనుకుని పోయావు

రాతి గుడిలో దేవుణ్ణి వెతుకుతావు
మట్టి బొమ్మల్లో ముక్తిని అడుగుతావు
కల్మషం నిండిన మనసునే దాస్తావు
కనిపించని దేవుడికై పరుగులు తీస్తావు

మట్టి బొమ్మకు దణ్ణాలు పెట్టావు
నీలోని దేవుణ్ణి మర్చిపోయావు

ఆకలన్న వాడికింత అన్నం పెట్టి చూడు
కన్నీరు తుడిచే చేతిలో ఆ దేవుడుంటాడు చూడు
నిన్ను నువ్వు తెలుసుకునే జ్యోతిని వెలిగించి చూడు
మనసునే గుడిగా మలిస్తే పలికేను దైవం చూడు

రాతి గుడిలో దేవుణ్ణి వెతుకుతావు
మట్టి బొమ్మల్లో ముక్తిని అడుగుతావు
కల్మషం నిండిన మనసునే దాస్తావు
కనిపించని దేవుడికై పరుగులు తీస్తావు

నీలోనే ఉన్నాడు చూడు
నీతోనే ఉన్నాడు చూడు

OPEN ALBUM / LISTEN

# భానుడు ఎన్నడూ అస్తమించడు

Bhanudu Ennadu Asthaminchadu

భానుడు ఎన్నడూ అస్తమించడు
చంద్రుడు ఎన్నడూ ఉదయించడు
భూమే కదా తనను తాను తిప్పుకుంటూ చీకటిని వెతుకుతాడు
గర్వంతో నింగిని చూస్తూ నడిచేవాడు
నేలను మరచి ఏదో ఒకనాడు తప్పక తూలి పడతాడు

అందుకే చెబుతున్నా నీ గుండె లోతుల్లో వెతుక్కో
ఈ గందరగోళంలో ఎందుకు చిక్కుకుపోయావో ఆలోచించుకో
కళ్ళు తెరిచి చూడు ఇకనైనా మేలుకో
కళ్ళు తెరిచి చూడు ఇకనైనా మేలుకో

ఎందరో వచ్చారు కాలగర్భంలో కలిసిపోయారు
కొందరు నిట్టూర్పులతో మిగిలారు కొందరు పాటలై నిలిచిపోయారు
వారంతా ఒక క్షణపు కథలే కదా
నీవు కూడా ఆ కథలో ఒక చిన్న భాగమే కదా

నేడు నీతో ఉన్నావారు రేపు విడిపోవచ్చు
చూస్తుండగానే మాయమై పోవచ్చు
వెతుక్కో వెతుక్కో నీలో నువ్వు వెతుక్కో
అసలైన జ్ఞానపు వెలుగు నీలోనే ఉంది గ్రహించుకో

భానుడు ఎన్నడూ అస్తమించడు
చంద్రుడు ఎన్నడూ ఉదయించడు
భూమే కదా తనను తాను తిప్పుకుంటూ చీకటిని వెతుకుతాడు
గర్వంతో నింగిని చూస్తూ నడిచేవాడు
నేలను మరచి ఏదో ఒకనాడు తప్పక తూలి పడతాడు

అందుకే చెబుతున్నా నీ గుండె లోతుల్లో వెతుక్కో
ఈ గందరగోళంలో ఎందుకు చిక్కుకుపోయావో ఆలోచించుకో
కళ్ళు తెరిచి చూడు ఇకనైనా మేలుకో
కళ్ళు తెరిచి చూడు ఇకనైనా మేలుకో

OPEN ALBUM / LISTEN

# లోకాన పుట్టిన ప్రతి ప్రాణి ఒక బాటసారి

Lokaana Puttina Prathi Praani Oka Baatasaari

Ohhh oooo hmmm
ఓం శాంతి శాంతి
లోకాన పుట్టిన ప్రతి ప్రాణి ఒక బాటసారి

లోకాన పుట్టిన ప్రతి ప్రాణి ఒక బాటసారి
శోకాన మునిగినా సాగాలి ఈ జీవన దారి

నిత్యం చలించేటి నీడల్లే ఈ పయనం
సత్యం గ్రహించడమే అసలైన జ్ఞానం
నిత్యం చలించేటి నీడల్లే ఈ పయనం
సత్యం గ్రహించడమే అసలైన జ్ఞానం

Ohhh oooo hmmm

కష్టాల కడలిలో ఈదుతూ సాగాలి
నష్టాల బాటలో పాఠాలు నేర్వాలి
కోటల్లే నిలవాలి నీలోని ధైర్యం
బాటల్లే మారాలి రేపటి లక్ష్యం
మన్నైన దేహాన మిగిలేది మౌనం
కన్నయ్య చూపేను కడతేరు మార్గం

Ohhh oooo hmmm

లోకాన పుట్టిన ప్రతి ప్రాణి ఒక బాటసారి
శోకాన మునిగినా సాగాలి ఈ జీవన దారి

నిత్యం చలించేటి నీడల్లే ఈ పయనం
సత్యం గ్రహించడమే అసలైన జ్ఞానం
నిత్యం చలించేటి నీడల్లే ఈ పయనం
సత్యం గ్రహించడమే అసలైన జ్ఞానం

Ohhh oooo hmmm

మట్టిలో పుట్టి మట్టిలో కలిసే ఈ కాయం
చుట్టినా రాదులే ఏనాడు ఏ సాయం
ఆశల వలలలో చిక్కుకున్న హృదయం
శ్వాసలో వెతకాలి శాశ్వత ఉదయం
మాయా లోకంలో నీవు ఒక బాటసారి
కామ్యాలు వీడితే కనుగొనుము దారి

Ohhh oooo hmmm

గెలుపు నీది కాదు ఓటమి నీది కాదు
మెరుపు నీది కాదు మురుపు నీది కాదు
అంతా మాయ అంతా మాయ
అంతా మాయ అంతా మాయ
అంతా మాయ

Ohhh oooo hmmm

లోకాన పుట్టిన ప్రతి ప్రాణి ఒక బాటసారి
శోకాన మునిగినా సాగాలి ఈ జీవన దారి

నిత్యం చలించేటి నీడల్లే ఈ పయనం
సత్యం గ్రహించడమే అసలైన జ్ఞానం
నిత్యం చలించేటి నీడల్లే ఈ పయనం
సత్యం గ్రహించడమే అసలైన జ్ఞానం

లోకాన పుట్టిన ప్రతి ప్రాణి ఒక బాటసారి
జ్ఞానం శాంతం మౌనం

Ohhh oooo hmmm

OPEN ALBUM / LISTEN